
దీపావళి శుభాకాంక్షలు...
మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, దీపావళి శుభాకాంక్షలు.
నాణ్యమైన పటిష్టమైన ISI మార్కు గల డ్రైనేజ్ (మట్టి) పైపుల కొరకు సంప్రదించండి...

నవోదయ సిరామిక్స్
మేడ్చల్, హైదరాబాద్
సెల్ : 98660 79733, 98660 79736

ప్రసాద్ క్లే పైప్స్
గ్రా. హాజీపూర్, మం. మంచిర్యాల, ప్రొ. పి. వరప్రసాద్‌రావు.
సెల్ : 98660 79740, 90004 44902

# పన్నెండో ప్లేటు

మల్లాది వెంకటకృష్ణమూర్తి



ఉత్తరాంచల్‌లోని జాగేశ్వర్ అనే చోట జరిగే ఓ ఆధ్యాత్మిక రిట్రీట్‌కి నేను వెళ్ళాను. మా బస ఓ చిన్నకొండ మీద ఓ గెస్ట్‌హౌస్‌లో. కేవలం ఆరే గదులు గల ఆ గెస్ట్‌హౌస్‌ని మాలాంటి అతిథుల కోసం ముప్పై రెండేళ్ళ త్రిపాఠీ అనే అతను నడుపుతున్నాడు. బ్రిటిష్ వారి కాలంలో చెక్కలతో కట్టిన ఆ భవంతి, చలికి ఆగేలా ఎంతో సౌకర్యంగా వుంది.

దీపావళి శుభాకాంక్షలు
మా మిత్రులకు, శ్రేయోభిలాషులకు, కస్టమర్లకు, దీపావళి శుభాకాంక్షలు
లారీ సప్లయి పై సౌత్ ఇండియా - కాటన్, కాటన్ బేల్స్, కాటన్ సీడ్స్, కాటన్ కేక్, మక్కలు, ప్యాడీ సీడ్స్,
సిమెంట్, కోల్, DOC, పేపర్ మొదలగు అన్ని రకాల గూడ్స్ఆల్ ఓవర్ ఇండియా రవాణా చేయబడును.
30 సంవత్సరాల అనుభవంతో, 31 సంవత్సరములోకి మీ అధారభిమానాలతో.....



ప్రొ. పబ్బ లక్ష్మణ్

సదా మీ సేవలో...



మహేశ్వరి గూడ్స్ ట్రాన్స్‌పోర్ట్
బొమ్మకల్ బైపాస్ రోడ్, రాజీవ్ రహదారి, కరీంనగర్. ఫోన్ : 92469 35789, 9440078289, 92480 65189, 9247065189 9246203666 0878-6502989, 6500289
మా బ్రాంచీ లు : చెన్నూర్ రోడ్ మంచిర్యాల, ఫోన్ : 92469 65789, 92469 48789, (వాకీ)
సైనిక్ పెట్రోల్ బంక్ ఎదురుగా, పడౌలి, చంద్రాపూర్. ఫోన్ : 09370065189, 09370535789, 07172313189 (వాకీ)
నోట్ : త్వరలో మెడ్చల్ లో మా బ్రాంచ్ ప్రారంభిస్తున్నాము.. లారీ ట్రాన్స్‌పోర్ట్‌లో అనుభవం ఉన్నవారికి ఉద్యోగ అవకాశాలు కలవు.

**విశాలమైన భోజనాల గదిలో మేం భోజనానికి వచ్చే సమయానికి ఫైర్ ప్లేస్‌లో త్రిపాఠీ కట్టెలని మండించి చలిని పారద్రోలే ప్రయత్నం చేసేవాడు.**

ఆ రిట్రీట్‌కి మొత్తం పదకొండు మందిమి వచ్చాం. ఆ పెద్ద డైనింగ్ టేబుల్ ముందు పదహారు మంది కూర్చోవచ్చు. త్రిపాఠీ ప్లేట్లన్నీ పెట్టి సిద్ధం చేసాక గంట కొడతాడు. అది విని మేమంతా డైనింగ్ టేబుల్ దగ్గరకి వచ్చేసరికి అంతా సిద్ధంగా ఉండేది.

ఇక్కడ నేనో తమాషాని గమనించాను. మేం పదకొండు మంది ఉన్నా, త్రిపాఠీ తప్పనిసరిగా పన్నెండో ప్లేట్‌కూడా పెట్టేవాడు. డ్రాగన్ బొమ్మలు గల ఆ పింగాణీ ప్లేట్లు చైనా నుంచి వచ్చి ఉంటాయని తేలిగ్గా ఊహించాను. ముందుగా ఏపిల్ పళ్ళతో చేసిన హల్వాని ఆ ప్లేట్‌లో వడ్డించిన తర్వాత మా అందరికీ వడ్డించేవాడు. మాలో కొందరు డయాబెటిక్ కాబట్టి దాన్ని వద్దనేవారు. ఏపిల్ హల్వాతోపాటు వేడి వేడి పుల్కాలు వడ్డించిన పన్నెండో ప్లేటు ముందు ఎవరూ కూర్చోకుండా ఖాళీగా ఉండేది.

రెండో రోజు ఆ ప్లేట్‌ని చూసి కేవలం పదకొండు మందిమి మాత్రమే ఉన్నామని, పన్నెండో ప్లేట్ అవసరం లేదని చెప్పా. మౌనంగా తల ఊపాడు. మర్నాడు, మూడో రోజు, ఐదో రోజుకూ, ఆ ప్లేట్లో అతను వడ్డించడం చూసి నాకు ఆశ్చర్యమేసింది. ఆరో రోజు ఆఖరి రోజు త్రిపాఠీతో చెప్పాను.

''నీకు లెక్కలు రావా? పదకొండు ప్లేట్లలో వడ్డిస్తే చాలు. ఆ పన్నెండో ప్లేట్ తీసేయ్''

మళ్ళీ మౌనంగా తలూపాడు కాని దాన్ని తీసేయలేదు.

''అతనికి మనతో కూర్చుని తినాలని ఉందేమో?'' మాకు ఆధ్యాత్మిక బోధ చేసే గురువు ఆలోచనగా చెప్పాడు.

''నేను చాలాసార్లు త్రిపాఠీని మనతో కూర్చుని తినమని చెప్పాను. వినలేదు'' ఓ విద్యార్థి చెప్పాడు.

''నిన్నే. ఎందుకా ప్లేట్ అక్కడ?'' అడిగాడు ఇంకొకతను.

అతను లేచి దాన్ని తీసేయబోయాడు. త్రిపాఠి అతని భుజం మీద చెయ్యివేసి, చిన్నగా నవ్వి చెప్పాడు.

''అదుండనీయండి''

''దాని ప్రయోజనం ఏమిటి?'' వెంటనే మా గురువు అడిగాడు.

''అది మా ముత్తాత కోసం'' త్రిపాఠీ నెమ్మదిగా చెప్పాడు.

అంతా ఒకరి వంక మరొకరం ఆశ్చర్యంగా చూసుకున్నాం.

''తాతకా? ముత్తాతకా?'' అడిగాను నేను.

''ముత్తాతకి'' నవ్వుతూ చెప్పాడు.

''ఆయన బ్రతికే ఉన్నారా?'' ఒకరు అడిగారు.

''తెలీదు. బ్రతికుంటే ఆయన వయసిప్పుడు నూట ఎనభై నాలుగేళ్ళుంటుంది'' నెమ్మదిగా చెప్పాడు.

ఆ ప్లేట్‌ని పెట్టడం వెనక ఏదో కథ ఉండి ఉండచ్చని నాకు మొదటిసారిగా అనిపించింది.

''ఆయన ఎప్పుడైనా వచ్చి తిన్నారా?'' అడిగాను.

''ఇంతదాకా రాలేదు''




"ఆ ప్లేట్‌ని ఎప్పటినించి పెడుతున్నావు?" మా గురువు అడిగాడు.

"మా తాత బ్రతికున్నప్పటి నించి పెడుతున్నాడు. నేనూ అదే కొనసాగిస్తున్నాను"

"కూర్చో. పూర్తి వివరాలు చెప్పు" అడిగాడు గురువు.

త్రిపాఠీ ఆ కథ చెప్తూ మధ్యమధ్యలో వంట గదికి వెళ్ళి మాకు తన భార్య చేసే వేడి వేడి పుల్కాలని తెచ్చి వడ్డిస్తూ, ఆ ప్లేట్ గురించి వివరించాడు.

"మా ముత్తాత 1847లో గద్వాల్ మహరాజ్ సైన్యంలో పని చేసే వాడు. ఓసారి ఆయన యుద్ధానికి వెళ్ళాడు. చాలామంది సైనికులు తిరిగి వచ్చారు కాని మా ముత్తాత మాత్రం తిరిగి రాలేదు. శత్రురాజు కొందరు సైనికులని ప్రాణాలతో బంధించాడని తెలిసిన 'మా ముత్తవ్వ తన భర్త ఏ రోజైన తిరిగి రావచ్చని విశ్వసించింది. శత్రురాజు అప్పుడప్పుడు అనారోగ్యం పాలైన, తన దగ్గర బందీలుగా ఉన్న సైనికులని విడుదల చేసి వెనక్కి పంపించేవాడు. తన భర్త కూడా ఏ క్షణంలోనైనా ఇంటికి తిరిగి రావచ్చని మా ముత్తవ్వ నమ్మసాగింది. తను భోజనం చేస్తుండగా ఆయన ఆకలి మీద వస్తే ఎలా అని ఆయన కోసం భోజనం బల్లమీద ఓ ప్లేట్‌ని పెట్టి ముందుగా ఆయనకి ఇష్టమైన ఏపిల్ హల్వాని, పుల్కాలని వడ్డించి, తర్వాత మిగిలిన వాళ్ళకి వడ్డించేది. మా ముత్తవ్వ మరణించాక, మా తాత కూడా తన తల్లి పాటించిన ఆ ఆచారాన్ని విస్మరించకుండా తన తండ్రి కోసం ఓ ప్లేట్‌ని ఉంచి ఏపిల్ హల్వా, పుల్కాలని ముందాయన ప్లేట్‌లో వడ్డించి, తర్వాత మిగిలిన వారికి వడ్డించమని మా నాయనమ్మకి చెప్పాడు. మా తాత మరణించాక మా నాన్న కూడా ఆ ఆచారాన్ని వదలలేదు. ఆయన తిరిగి వస్తాడన్న విశ్వాసం పోయినా, ఆ విధంగా తన తాతని నిత్యం రెండు సార్లయినా గుర్తు చేసుకోడానికి అనువుగా మొదట ఆయన ప్లేట్లో వడ్డించాకే తను తినేవారు. నేను కూడా మా నాన్న పాటించిన ఆచారాన్ని వదలలేదు. ముందుగా మా ముత్తాతని గుర్తుచేసుకుని ఆయనకి వడ్డించాక మిగిలిన వాళ్ళకి వడ్డిస్తున్నాను. ఆయన తినని ఆ ఆహార పదార్థాలని ఆయనకే చెందాలని ప్రార్థించి ఆవుకి పెడతాను.

"కానీ ఆయన లేరుగా? ఇంకా ఎందుకీ పిచ్చి ఆచారం?" నేను ప్రశ్నించాను.

"ఇది పిచ్చితనం కాదు. ఆయన లేకపోతే నేనుండే వాడిని కానుకదా? మా ముత్తాత ఎప్పుడు పోయాడో, ఎలాపోయాడో మాకు తెలీదు. ఆయనకి మా తాతగారు శ్రాద్ధకర్మలేవీ చేయలేదు. ఈ విధంగా ఆ లోపాన్ని సవరిస్తున్నాం. మా అబ్బాయి దగ్గర నేను, నా మరణానంతరం తన ముత్తాత తండ్రి జ్ఞాపకార్థం ఇలా ఓ ప్లేట్లో ఆయనకి వడ్డించాకే మిగిలినవాళ్ళకి వడ్డించే ఆచారాన్ని కొనసాగిస్తానని మాట తీసుకున్నాను. ఇలా ఎన్ని తరాలపాటు 'ఇది వృధా' అనుకోకుండా ఈ ఆచారాన్ని ముందు తరం వాళ్ళు కొనసాగిస్తారో అన్ని తరాల దాకా ఆయన మా స్మృతి పథంలో బ్రతికే ఉంటారు"

"ఆ పితృ దేవతని చాలా గొప్పగా ఈ ఆచారంతో మీరు ఆరాధిస్తున్నారు" మా గురువు మెచ్చుకోలుగా చెప్పాడు.

★

రచయిత ఫోన్ నెం. : 040-27612244



**Premium Lifestyle Townships**

Offering Villas & Plots with exclusive amenities

Near Electronic City & Whitefield, Bangalore



"Actual Shots from J.R Projects"

jR HOUSING

**J. R HOUSING DEVELOPERS PVT LTD.,**

www.jrhousing.com info@jrhousing.com

Contact us: +91 9164 00 5226 / 9164 00 5227/ 9164 00 5228

Corporate office: #71, 2nd Floor, R.J Gardens, Marathahalli O.R.R

Bangalore - 560037, Tel: 080 25230525 / 26

Best Residential Townships in Bangalore from the Pioneers in Land Development